# పుత్రోత్సాహం

ఎస్. శ్రీదేవి

పూర్ణ భర్త పోయాడు!

నిశ్చలంగా ఉన్న తటాకంలోకి రాతిని విసిరినట్లైంది నా పరిస్థితి. ఉత్తరం చేత్తో పట్టుకుని రాతి బొమ్మలా కూర్చుండిపోయాను.

"ఆ ఉత్తర మేమిటి, నాన్నా? ఎక్కడినుంచి?" రఘు వచ్చి ఆత్రంగా నా చేతిలోంచి ఉత్తరం తీసుకున్నాడు.

"అరెరే! సూర్యం మామయ్యగారు పోయారా? అత్తయ్యగారికి ఈ వయస్సులో చాలా కష్టం." వాడు పూర్ణపట్ల సానుభూతి ప్రకటించి తన బాధ్యత తీర్చేసుకున్నాడు.



కానీ, నాకు పూర్ణతో అలాంటి బాధ్యతని మించిన అనుబంధమే ఉంది. తను నాకు తోబుట్టువు కాదు. కనీసం చుట్టంకూడా కాదు. అంతకు మించిన బాంధవ్యం, స్నేహం మా ఇద్దరి మధ్య ఉంది. ఉత్తరం చింపేసి, అలసటగా కుర్చీలో వెనక్కి వాలిపోయాను. మనస్సులో ఎన్నెన్నో జ్ఞాపకాలు కెరటాల్లా ఉవ్వెత్తున లేచి విరిగి పడుతునాయి.

** ** **

సావిత్రమ్మత్తయ్యకి పాప పుట్టిందంటే అమ్మతో కలిసి వెళ్ళాను. తెల్లగా-మల్లె మొగ్గలా ఉంది పాపాయి. దానికి 'అన్నపూర్ణ' అని పేరు పెట్టారు. అది పెద్దదౌతుంటే నాకు వాళ్ళిల్లు వదిలిపెట్టి వెళ్ళాలనిపించేది కాదు. ఎన్నెన్ని ఆట లాడేదని! ఎన్నెన్ని కబుర్లు చెప్పేదని! చెవుల లోలక్కులు ఊగేలా చిన్నారి తల ఊపుతూ ఎన్నెన్ని తమాషాలు చేసేదని! బడి ఎగ్గొట్టేసి వాళ్ళింట్లోనే ఆడుతూ కూర్చునేవాడిని. అందుకుగాను అమ్మతో ఎన్నిసార్లు దెబ్బలు తిన్నానో! సావిత్రమ్మత్త కూడా దెబ్బలాడేది.

వాళ్ళమ్మ ఏ తాయిలం పెట్టినా పరికిణీ అంచుతో చుట్టి కాకెంగిలి చేసి నాకు పెట్టేది. తరువాత మా బళ్ళోనే దాన్ని చేర్చారు. నాతోటే స్కూలు కొచ్చేది. ఇంటర్వెల్లో మళ్ళీ నా దగ్గిరకి పరిగెత్తు కొచ్చేది. నా స్నేహితులతో భుజాల మీద చేతులేసి ఎలా నడుస్తానో నాతోటీ అలాగే నడవాలని ప్రయత్నించేది. భూమికి జానెడుండే పూర్ణ! నేను ఆరో క్లాసు చదువుతుంటే, తను ఒకటో క్లాసు చదివేది.

పదేళ్ళు రాగానే పెళ్ళై అత్తవారింటికి వెళ్ళిపోయింది. నేను మగవాడిని కాబట్టి ఆ ఊరు వదిలిపెట్టి రావల్సిన అవసరం నాకు లేకపోయింది. దాదాపు నలభై ఏళ్ళు నాతో సహజీవనం గడిపిన నా ఇల్లాలిని సుమంగళిగా [illegible]గిట్టించే

సాగనంపాను. నా ఒంట్లో ఓపికకూడా తనతో తీసుకు వెళ్ళిపోయిం దావిడ. మొన్న టిసారి హార్ట్ టాక్ వచ్చినప్పుడు పిల్లలు బలవంతంగా ఆ పల్లెతో నా బంధాలు తెంపి, పట్నానికి నా మకాం మార్చారు.

** ** **

పూర్ణ పెళ్ళి వేడుకలు, ఇంకా అందు కనుబంధ మైన ఎన్నో సంఘటనలు నా కళ్ళ ముందు లీలగా కదులుతున్నాయి. ఈ వయస్సులో తన కెంత పెద్ద దెబ్బ! జీవిత భాగస్వామిని కోల్పోవడమనేది ఎంత దుస్సహమో నాకు తెలుసు. స్వయంగా అనుభవించాను కాబట్టి.

కానీ, ఒకవిధంగా చెప్పుకోవాలంటే పూర్ణ అదృష్టవంతురాలే. సూర్యం తన బాధ్యతలన్నీ తీర్చుకున్నాకే వెళ్ళిపోయాడు. అయిదుగురు కొడుకులూ మంచి మంచి హోదాల్లో ఉన్నారు. ఉన్న ఆడపిల్ల లిద్దరికీ పెళ్ళిళ్ళు చేశారు. ఇంకేం కావాలి? పుట్టిన ప్రతి మనిషీ చావక తప్పదు. కొందరు ముందు పోతారు, కొందరు తరువాత పోతారు. . అంతేగానీ, ఆత్మీయు లనుకున్న వాళ్ళంతా ఒక్కసారే చచ్చిపోలేరు కదా!

ఇలా అనుకున్నాక నా మనస్సు కాస్త తేలిగ్గా అనిపించింది.

లేచి రెండు జతల బట్టలు బాగ్‌లో సర్దుకుని ఇంట్లో వాళ్ళకి చెప్దామని వంటింటికే సి వెళ్తుంటే రఘు భార్య మంజుల ఎదురొచ్చింది. నా చేతి లోని బాగ్‌నీ, నన్నూ మార్చి మార్చి ప్రశ్నార్థకంగా చూసింది. ఆమె వెనుకే రఘూ వచ్చాడు. విషయం వాడికి తెలుసుగా! అందుకే వారించా లని చూశాడు- "ఈ పరిస్థితుల్లో ప్రయాణ మేమిటి, నాన్నా? అంతగా కావాలంటే నేనో, తమ్ముడో వెళ్ళొస్తాం" అంటూ.

"ఎవ రెళ్ళిమాత్రం ఏం చేస్తాం? ఆవిడ దుఃఖం వీసమెత్తుకూడా తగ్గించలేము కదా!" ఇలా సాగింది వాడి ధోరణి.

"అదే నా సొంత చెల్లలైతే వెళ్ళక తప్పుతుందా, బాబూ? నా ఒంట్లో ఇప్పుడు కులాసాగానే ఉంది కదా! మనం వెళ్ళినా ఏమీ చెయ్యలేని మాట నిజమే. కాని, నాలుగు ఉపశమన వాక్యాలు పలుకుతాం. అక్కడికీ బాధ తగ్గకపోతే అంతా కలిసి కాస్సేపు ఏడుస్తాం." నచ్చజెప్తున్నట్టుగా అన్నాను.

చే సేదేమీ లేక ఊరుకున్నాడు రఘు.

** ** **

నేను వెళ్ళేసరికి అక్కడి పరిస్థితి నేను ఊహించిన దానికి చాలా భిన్నంగా ఉంది. తమ నింత ఉన్నతికి తీసుకొచ్చిన సంగతి విస్మరించి తమ తండ్రి అంత్యక్రియ లెంత క్లుప్తీకరించాలా అని ఆలోచిస్తున్నారు పూర్ణ కొడుకులు.

ఒకవైపు, లోక భీతి...మరొకవైపు ధన ప్రీతి...

"చచ్చిపోయిన వ్యక్తి కింత ఆర్భాట మెందుకు? ఆయన కివేమైనా అందుతాయా, చేస్తాయా? మరీ ఈ పెద్దవాళ్ళదంతా చాదస్తం. తీర్థప్రజల్లా వస్తున్న ఈ జనాన్నందర్నీ మేపడానికి నాన్న మన కేమీ మిగల్చలేదని అమ్మకి మాత్రం తెలీదా?" కొత్తగా కమ్యూనిస్టు పార్టీలోకి మారిన చిన్నవాడు అంటున్నాడు.

"అమ్మ బాధపడుతుందేమోరా!" పెద్దవాడిలో ఇంకా పూర్తిగా మానవత్వపు ఛాయలు మాసిపోలేదు.

"నా దగ్గిర పెద్దగా డబ్బేమీ లే దన్నయ్యా! ఈమధ్య ప్రాక్టీసు దెబ్బతింది. గవర్నమెం టిచ్చే జీతంతోనే క్లుప్తంగా గడపాల్సొస్తోంది..." డాక్టరైన రెండో కొడుకు ఉవాచ. ఈ ఖర్చంతా తనమీదే ఎక్కడ పడుతుందో అని పెద్దవాడు మరింక మాట్లాడలేదు.

"ఆవిడ గాజుల జత ఇచ్చింది కదా! ఆ విషయం పైకి చెప్పకుండా రెండు వేలో, మూడు వేలో గుట్టుచప్పుడు కాకుండా ఇచ్చెయ్యండి. మంచి బంగారం-చెయ్యి దాటితే మళ్ళీ తిరిగి రాదు. కనీసం ఆరు తులాలైనా ఉంటాయి. మీ అన్నదమ్ము లందర్లోనూ తీసిపోరేసినట్టు మనమే ఉన్నాము. అయినా, వాళ్ళ కెంత కక్కుర్తో! పైన కనిపిస్తే చాలు, ఎగబడిపోతారు..." ఇంకో మూల భర్తకి తెలివి తేటలు నూరిపోస్తోంది నాలుగో కోడలు.

నా తల తిరిగిపోయింది. పూర్ణ...నే నెంతో ఉన్నతంగా ఊహించుకున్న పూర్ణ ఇంత హేయమైన పరిస్థితుల్లో ఉందా? నాకు తెలీకుండానే నా కళ్ళలోంచి కన్నీళ్ళు జాలువారాయి.

బంధువు లెవరూ రాలేదు. పెద్దగా పరిచయస్థులూ రాలేదు. ఈ పరిస్థితు లందరికీ తెలుసేమో అనుకుని పూర్ణ పట్ల జాలిపడ్డాను. తనైతే నెత్తిమీద నీళ్ళకుండ పెట్టుకున్నట్టుంది. నే నెరిగిన పూర్ణ వేరు. నే నూహించిన పూర్ణ వేరు. ఈ పూర్ణ వేరు!

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!




3 TG B

మీకు నచ్చే పుస్తకాలు

1. దైవదర్శిని:- బాధల విముక్తికి దైవరహస్యాలు. రూ.15
2. వ్యవహారదర్శిని:- నమూనాలతో వివిధపత్రాలువ్రాసేవిధం. రు.15
3. ఆహారవైద్యము:- ఏరోగానికి ఏఆహారం తినాలో ఉంటుంది. 15
4. మూలికావైద్యము:- అల్లం, ఇంగువలాంటివాటితో. రు.15
5. ఐదువైద్యవిధానాలు:- అల్లోపతి, ఆయుర్వేద, హోమియో, చిట్కాలు 30/-
6. సేల్సుటాక్సు:- వ్యాపారుల రక్షణకు వివరాలుసర్వం. రు.25
7. ఇన్‌కంటాక్సు:- సంపన్నుల భద్రతకు సర్వవివరాలు. రూ.25
8. మీస్వప్నఫలితాలు:- సర్వస్వప్నాల డిక్షనరీ. రూ. 10
9. మానసికశక్తులు:- అతీంద్రియశక్తులసర్వస్వం. రూ.10
10. రసికప్రియకథలు:- గొప్పశృంగారహాస్య కథలు. రూ. 10
11. జీవితరహస్యాలు:- కామవిజయాలకు మార్గాలు. రు.10
12. యువతి:- స్త్రీలదాంపత్య ఆనందానికి మార్గాలు. రు.10
13. సంతానము:- గర్భనిరోధానికి 60 మార్గాలు. రు.10
14. చేతిపనులు:- సులభమైనకుటీరపరిశ్రమలు. రూ. 10
15. మంత్రశక్తి:- వివిధ మంత్రాల రహస్యాలు. రూ.10
16. అద్భుతహాస్యకథలు:- నవ్వి నవ్వించటానికి. రూ. 10

రూ.40కి, తక్కువగాని ఆర్డర్లకు పోష్టేజీ రూ.7 ఉచితం. దేశసేవప్రచురణాలు, 2, ఇందిరానగరు, వెంగళరావునగరు పోష్టు, హైదరాబాదు-500890 కి ఉత్తరం వ్రాసి వీటిలో మీకిష్టమైనవాటిని వి.పి.పోష్టుద్వారా పొందండి

మనిషిలో ఎంత మార్పు! వెనుకటి చలాకీతనం వయస్సులో కలిసిపోతే తరువాత వచ్చిన నిండుతనం భర్తృవియోగంలో కరిగిపోయింది. బోసి బొమ్మలా ఉంది.

కర్మకాండ పూర్తయ్యాక పదకొండవ రోజు రాత్రి అన్నాను-"బాబూ! ఓ వారం రోజులు అమ్మని నాతో పంపించండి. తోబుట్టువు లాంటివాడిని. ఆమెకీ వేరే పుట్టిల్లేమీ లేదుకదా!" అని.

ఈ మాటకి అన్నదమ్ములు ముఖాలు చూసుకున్నారు. కొన్ని క్షణాల తర్వాత పూర్ణ పెద్ద కొడుకు సమాధానం చెప్పాడు: "ఆవిడ కొచ్చిన కష్టం పెద్దదే కానీ, తను లేకపోతే ఇక్కడ ఒక్క క్షణంకూడా గడవదండీ, మాస్టారూ! నేనూ, మాఆవిడా ఉద్యోగస్థులం కదా! పిల్లలకి భోజనాలూ అవీ ఇబ్బంది. మరోలా అనుకోకండి. ఈసారి నేనో, మా ఆవిడో సెలవు పెట్టి అమ్మని తీసుకుని తప్పకుండా మీ ఇంటికి వస్తాం."

నేను మాత్రం ఇంకే మనగలను? పరిగెత్తే రోజులతో పందెం వేసుకుని పరిగెత్తాల్సిన పరిస్థితుల్లో మనం ఉన్నాం. సంప్రదాయాలనో, సరదాలనో బలి పెట్టక తప్పదు.

ఆ రోజు రాత్రి నా కని కేటాయించిన గదిలో విశ్రాంతిగా పడుకున్నాను. ఎంత ప్రయత్నించినా నిద్ర మాత్రం రావడం లేదు. 'ఏమిటీ జీవితపయనం? ఇంత చిన్న జీవితంలో ఎన్నో పరిచయాలు, ఎన్నో అనుబంధాలు చోటు చేసుకుంటాయి. మనిషి బతికి ఉన్నంత కాలం అవేవో చిక్కుముడిలాగానూ, అమధ్యని మనం చిక్కువడిపోయినట్టుగానూ అనిపిస్తుంది. ఏ పని చెయ్యాలన్నా ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడుతుంది. కానీ, మృత్యువు తన రాకని ప్రకటించాక మాత్రం ఎవరూ ఏమీ చెయ్యలేరు. ఈ బంధాలన్నిటినీ తెంచుకుని జీవి సీతాకోకచిలుకలా ఎగిరిపోతాడు. ఎక్కడికి? అస లీ చచ్చిపోయిన వాళ్ళంతా ఏమౌతారు? ఎక్కడి కెళ్తారు?'

"నువ్వేమీ చెప్పకపోతే ఆయన అలా ఎందుకడుగుతాడమ్మా?" బిగ్గరగా వినిపిస్తున్న బొంగురు గొంతొకటి నా ఆలోచనల్ని చెదరగొట్టేసింది అది... పూర్ణ పెద్ద కొడుకుది. నేను నిద్రపోతున్నాననుకుని పక్క గదిలోనే యథేచ్ఛగా మాట్లాడుకుంటున్నారు.

"ఇది మన కుటుంబ వ్యవహారం. మధ్యలో ఆయన జోక్యం దేనికి? మా అమ్మకి మే మాపాటి తిండి పెట్టుకోలేమా? లేక ఆయ నో వారం రోజులు తీసుకెళ్ళి ఉంచుకుంటే మాభారం తీరిపోతుందా?"

"నలుగుర్లోనూ మాపరువు యాగీ చెయ్యకమ్మా. నీకు పుణ్యం ఉంటుంది."

'ఎవరిని వాళ్ళు నిలదీస్తున్నది? తల్లీ, తోబుట్టువులూ లేనిది కదా. పుట్టింటికి తీసుకెళ్ళాల్సిన సంప్రదాయం తీరుద్దామని రమ్మన్నానే గానీ, ఆ తల్లీ కొడుకుల మధ్య తంపులు పెడదామనా? పూర్ణ రోదన నా హృదయాన్ని పరపర కో సేస్తోంది. ఎలాంటి అర్థం తీశారు వీళ్ళు!

వీళ్ళా కొడుకులు? నవమాసాలు మోసి కన్నందుకు, తమ సుఖ సంతోషాలని త్యాగం చేసి, పెంచి పెద్ద చేసినందుకు తల్లితండ్రుల కిచ్చే ప్రతిఫలమిదా?'

"పుత్రోత్సాహము తండ్రికి తనయుడు కల్గినప్పుడు కాదు." చిన్నప్పుడు చదువుకున్న పద్యం గుర్తొచ్చింది. నిర్లిప్తత వహించి ఉండలేకపోయాను. అసలే బి.పి. పేషెంటుని. లేచి నెమ్మదిగా వాళ్ళున్న కేసి వెళ్ళాను. నన్ను చూడగానే అక్కడున్న వాళ్ళంతా కంగారు పడ్డారు.

"చూడండి, బాబూ. మీరు పూర్ణ కేదో తక్కువ చేశారని నేను అనుకోలేదు. అలా అని తనూ చెప్పలేదు. మే మంతా పాతకాలపు వాళ్ళం, నాయనా! అంతకంటే ఏమీ లేదు" అని సర్ది చెప్పి పూర్ణను నా వెంట తీసుకొచ్చాను.

×× ×× ××

పూర్ణని నాతో తీసుకొచ్చి వారం రోజులైంది. ఇక్కడి పిల్లల ఓదార్పు వల్లనేమిటి, వాతావరణంలో మార్పు వల్లనేమిటి తన బాధని చాలావరకూ మర్చిపోయింది. చిన్నప్పటి కబుర్లు గుర్తు చేసుకుని చెప్పుకోవడం, రామాయణ, భారతాలని చదివి చర్చించుకోవడం... కాలం చాలా వేగంగా జరిగిపోతోంది. జీవితం కొత్త వడితో ప్రవహిస్తోందనిపించింది నాకు.

ఈమధ్య ఇంట్లో ఏదో మార్పు వచ్చినట్టు గమనించాను.కానీ, దాన్ని గురించి అంతగా పట్టించుకోలేదు. ఇదివరకులా ఇంటి విషయాల్లో కుతూహలం కలగటం లేదు.

పొద్దుటే స్నానం చేసి వచ్చి ఈజీఛెయిర్లో కూచున్నాను. వేపచెట్టుమీంచి వస్తున్న చల్లటి గాలి మనసు కాహ్లాదాన్ని కలిగిస్తోంది. వేపపూల వాసన మైమరిపిస్తోంది.

గుమ్మం దగ్గర ఎవరో కదిలినట్టైతే పూర్ణే అనుకుని, అటుకేసి ఆత్రంగా చూశాను. నా అంచనా తప్పు. వచ్చింది ప్రభాకర్. సంకోచిస్తూనే వచ్చి, పూర్ణ కోసమని పరిచిన చాపమీద కూర్చున్నాడు. నా కేదో చెప్పడానికని వచ్చి సంశయిస్తున్నాడని గ్రహించాను. అంత సంకోచించే విషయం ఏమై ఉంటుందో నా కర్థం కాలేదు. అట్టే సేపు తటపటాయించకుండానే నెమ్మదిగా విషయం బయట పెట్టాడు. "నాన్నా, నాకు పూనా ట్రాన్స్ఫరైంది. ఆస్తి పంపకాలు... చేస్తే నా వాటా పొలం అమ్మేసి... అక్కడ సెటిలై పోదామని..." పూర్తి చెయ్యకుండా మధ్యలోనే వదిలేసి తల వంచుకుని వెళ్ళిపోయాడు.

నే నేం విన్నానో నా కేమీ అర్థం కాలేదు. అంతా గందరగోళంగా ఉంది. 'ఆస్తి పంపకాలా? నేను బతికి ఉండగానేనా? అందులోనూ వీళ్ళంతట వీళ్ళు ప్రపోజ్ చెయ్యడమా? నా అపరాధమేమిటి?' ప్రభాకర్ చెప్పినది కుంటిసాకులా అనిపించింది. దూరంగా ఉంటున్నాడని వాడికి అన్యాయ మేమీ చెయ్యడం లేదే!

సన్నగా గుండెలో నెప్పి మొదలైంది. లేచి లోపలికి వెళ్ళబోయి గుమ్మం దగ్గరే ఆగిపోయాను.

"ఆవిడ కేడుగురు పిల్ల లుండగా మనింట్లో ఉండడ మేమిటండీ? వెళ్ళే ఉద్దేశం ఆవిడకి కానీ, పంపే ఉద్దేశం మామయ్యగారికికానీ ఉన్నట్టు లేదు. ఆయనకి చేసేసరికే నా పని అయిపోతోంది. ఒకరి కిద్దరు ముసలాళ్ళు." మంజుల సణుగుతూంది. రఘు చాలా ప్రశాంతంగా విన్నాడు.

"పెద్దౌతున్నకొద్దీ నాన్నకి మతి పోతోంది. లేకపోతే ఈ చాదస్తపు పనేమిటి? ఎక్కడో ఒక ఊరి వాళ్ళ మన్న పరిచయం..." వాడు సమాధానం చెప్తున్నాడు. నా పిడికిలి బిగుసుకుంది.

"పంపకాల గురించి ప్రభాకర్ మాట్లాడతా నన్నాడు. ఇలా ఎక్కడెక్కడి చుట్టరికాలో కలుపుకుని అందర్నీ ఉద్ధరిస్తూ వెళ్తే మన పిల్లలకి మిగిలేది చిప్పే!" భర్త సమర్థన విన్నాక మంజుల గొంతు స్థాయి పెరిగింది.

నాకు గుండెలో నొప్పి పెరిగింది. మంజుల బుద్ధి ఇంత చిన్నదా? నిస్సహాయురాలైన ఓ స్త్రీని కొద్ది రోజులపాటు ఆదుకునే పాటి ఔదార్యమేనా లేదా? తనని కూర్చో పెట్టి అన్ని పనులూ చేస్తున్న పూర్ణ ఆమెకి బరువైందా? నా పెద్దరికానికి ఉన్న విలు విదేనా?

"పుత్రోత్సాహము తండ్రికి..." నా పెదవులమీద అస్పష్టంగా కదిలింది. ఆ స్తి నా స్వార్జితం. ఇప్పుడప్పుడే పంపకాలు చేయకూడదని నిశ్చయించుకున్నాను.

